

తప్పుడు ధృవపత్రాలతో అసైన్డ్ భూమి రీ అసైన్మెంట్?


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..








సంపుటి - 2 సంచిక -301 ఆదివారం 1 మార్చి 2026 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు



- కాకినాడ సూర్యశ్రీ ఫైర్‌వర్క్స్ కేంద్రంలో భారీ పేలుడు
- ఘటనా స్థలంలోనే 20 మంది దుర్మరణం
- పేలుడు ధాటికి పొలాల్లోకి ఎగిరిపడ్డ మృతదేహాలు
- ఐదు కిలోమీటర్ల మేర వినిపించిన భారీ శబ్దం
- తీవ్రతకు పక్క గ్రామంలోని స్కూల్ స్లాబ్ కు పగుళ్లు

## 23 మంది మృతి..





కాకినాడలో జరిగిన ఘోర బాణసంచా పేలుడు ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో గాయపడి కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించిన ఆయన, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సీఎం.. మృతుల కుటుంబాలకు రూ. 20 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నట్లు ప్రకటించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా తన వంతుగా రూ. 2 లక్షల సాయం అందించిందని తెలిపారు.

మిగతా 2లో.

# సర్వైకల్ క్యాన్సర్‌పై సమరం..




**దేశవ్యాప్త హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభించిన ప్రధాని మోదీ**

**14 ఏళ్లు పైబడిన బాలికల కోసం దేశవ్యాప్త హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ప్రారంభం**

**రాజస్థాన్‌లో పలు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన**

అజ్మీర్ **ఫిబ్రవరి 28 (జర్నలిస్ట్ వార్త):** సర్వైకల్ క్యాన్సర్‌పై ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్త పోరాటానికి శ్రీకారం చుట్టారు. మహిళల్లో క్యాన్సర్ మరణాలకు ప్రధాన కారణాల్లో ఒకటైన గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నిర్మూలించే లక్ష్యంతో 14 ఏళ్లు పైబడిన బాలికల కోసం రూపొందించిన హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని

మిగతా 2లో.



# యుద్ధం ముంగిట రెండు దేశాలు

**ఇరాన్ పై ఇజ్రాయెల్ దాడి..**

**భారీ పేలుళ్లతో దద్దరిల్లిన టెహ్రాన్..**

**ఖమేనీ కార్యాలయం సమీపంలోనే క్షిపణి దాడులు!**

**వీధులను కమ్మేసిన దట్టమైన పొగ**

**ప్రాణభయంతో రోడ్లపైకి పరుగులు తీసిన జనం**

ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు శనివారం నాటికి పరాకాష్ఠకు చేరాయి. ఇరాన్ రాజధాని టెహ్రాన్ పై ఇజ్రాయెల్ వాయుసేన 'ముందస్తు దాడులు' చేసింది. దీంతో నగరం అతలాకుతలమైంది. వరుస పేలుళ్ల ధాటికి టెహ్రాన్ వీధులు దట్టమైన నల్లటి పొగతో నిండిపోయాయి. అంతర్జాతీయ మీడియా నివేదికల ప్రకారం.

మిగతా 2లో.

# ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

**టీచర్ల జీతలు తగ్గించాలని సూచిస్తారా**

**విద్యారంగ అభ్యున్నతికి ఒక్క సిఫార్స్ ఏదీ**

**సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ బండి సంజయ్**

హైదరాబాద్, **ఫిబ్రవరి 28 (జర్నలిస్ట్ వార్త):** ఇటీవల సిఎం రేవంత్‌కు సమర్పించిన విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు.



# సిఎస్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జి.సాయిప్రసాద్

అమరావతి**ఫిబ్రవరి 28 (జర్నలిస్ట్ వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయి ప్రసాద్ శనివారం ఎపి సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు సిఎస్ గా పని చేసిన కె.విజయానంద్ శనివారం పదవీ విరమణ చేస్తుండడంతో ఆయన నుండి సాయి ప్రసాద్ సిఎస్ గా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా తిరుమల తిరుపతి దేవస్థానం మరియు విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానాల వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ప్రత్యేక పూజా

మిగతా 2లో.



# శుభపరిణామం

**: రేవంత్ రెడ్డి నిర్ణయంపై హరీశ్ రావు ప్రశంసలు**

**శారదాపీఠంకు కేటాయించిన భూములు పీఠానికే చెందేలా సీఎం ఆదేశాలు**

**రేవంత్ రెడ్డికి అమ్మారు ఇప్పటికైనా సరైన బుద్ధి ప్రసాదించారన్న హరీశ్ రావు**

హైదరాబాద్, **ఫిబ్రవరి 28 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఒక నిర్ణయంపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు హర్షం వ్యక్తం చేశారు. కోకాపేటలోని శారదాపీఠంకు కేటాయించిన భూములను తిరిగి పీఠానికే కొనసాగించాలని ఆదేశాలు ఇవ్వడంపై హరీశ్ రావు స్పందించారు. ముఖ్యమంత్రి ఆదేశాలు శుభపరిణామమని అన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.కోకాపేటలో శారదా పీఠం భూములను జలమండలికి కేటాయించిన నిర్ణయాన్ని రద్దు చేయడం రాజ శ్యామలాదేవి అమ్మవారి కృపతో జరిగిన ధర్మ విజయమని, ఇది భక్తుల విజయమని పేర్కొన్నారు. ఆ అమ్మవారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సరైన బుద్ధి ప్రసాదించారని అన్నారు.



# పామాయిల్ రైతులకు శుభవార్త

**టన్నుకు 21546-లకు చేరుకున్న గెలల ధర**

**15024 మంది రైతులకు రూ. 2 కోట్ల మేర అదనపు లబ్ది**

**పామ్ సాగును లాభసాటిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**ఆయిల్ ఫెడ్ ఫాక్టరీలలో ఆధునిక యంత్రాల ఏర్పాటు**

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి**



# 99 రోజుల యాక్షన్ ప్లాన్



**ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు అండగా ఉన్నారు**

**పారిశ్రామికీకరణలో తెలంగాణ ఆదర్శం కావాలి**

**ప్రతి ప్రభుత్వ ఆఫీస్‌కు సొంత భవనం ఉండాల్సిందే**

**పాత పద్ధతి నుంచి..సాంకేతికంగా అప్‌డేట్ కావాల్సిందే**

**ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలి**

**నిర్ణీత సమయంలో ఫైళ్లు క్లీయర్ చేయాల్సిందే**

**99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై అధికారులతో చర్చ**

**ఫ్యూచర్ సిటీపై దృష్టి పెట్టి పనిచేయండి**

**అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం రేవంత్**




# బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు



కాకినాడ, **ఫిబ్రవరి 28 (జర్నలిస్ట్ వార్త):**
కాకినాడ జిల్లా వేట్లపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 23కు చేరింది. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. మరో 9మంది తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు.అయితే, వేట్లపాలెంలో బాణసంచా ప్రమాద స్థలిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వాహనంలో వేట్లపాలెం చేరుకున్నారు. బాణసంచా పేలుడు బాధిత కుటుంబాలను పరామర్శించారు. పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. పేలుడు ఘటన తీరును అధికారులు సీఎంకి వివరించారు. ఈ ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.20 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం చంద్రబాబు, బాధితులకు అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామని మాటిచ్చారు. అలాగే మృతుల కుటుంబాల పిల్లల విద్య బాధ్యతను పూర్తిగా ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. వారి చదువు పూర్తయ్యే వరకు అవసరమైన అన్ని ఖర్చులనూ భరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ఎంత ఖర్చయినా మెరుగైన వైద్యం అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వైద్య సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. ఆర్డీవో, డీఎస్పీ, అగ్నిమాపక శాఖాధికారి, కార్మిక శాఖ అధికారులను సస్పెండ్ చేసినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. బాధ్యతల నిర్వహణలో విఫలమైన వారిపై మరింత కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రమాదానికి కారణమైన బాణసంచా వ్యాపారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. వారి ఆస్తులను జప్తు చేసి బాధితులకు అందజేస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. గత ఏడాది కొమరపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటన తర్వాత ప్రభుత్వం ఒక ప్రత్యేక పాలసీ రూపొందించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ పాలసీని పూర్తిగా అమలు చేసి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం అందించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. బాధితుల పట్ల ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు.సిఎం వెంట హోంమంత్రి అనిత, బిజెపి అధ్యక్షుడు పిఎన్‌వి మాధవ్ ఉన్నారు.

### బాణాసంచా ప్రమాద ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

**మృతులు కుటుంబాలకు 2లక్షల పరిహారం ప్రకటన**



కాకినాడ జిల్లా వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన చాలా బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50,000 పరిహారం ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

### వేట్లపాలెం ఘటనపై డిప్యూటి సిఎం దిగ్భ్రాంతి

**బాధితులకు పూర్తి అండగా ఉంటామని ప్రకటన**

కాకినాడ జిల్లాలో ఓ బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడులో 23 మంది మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన సమయంలో 30 మంది కార్మికులు బాణసంచా కేంద్రంలో ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన ఆయన విడుదల చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పవన్ కల్యాణ్ భరోసా కల్పించారు. ఈ దురదృష్టకర ఘటన గురించి తెలియగానే కాకినాడ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నానని అన్నారు. కాకినాడ కలెక్టర్, ఎస్పీ ఘటన స్థలంలో ఉండి పరిస్థితిని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని చెప్పుకొచ్చారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలించే ఏర్పాట్లు చేశారని తెలిపారు. బాణాసంచా తయారీ పరిశ్రమ నుంచి ఇంకా పేలుళ్లు వస్తున్నాయని అధికారులు తెలిపారన్నారు. ఈ పేలుళ్లకు కారణాలపై విచారణ చేస్తున్నామని అన్నారు. బాణాసంచా పరిశ్రమలపై అధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచి భద్రత చర్యలను తనిఖీ చేయాలని జిల్లా అధికారులను ఆదేశించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. పరిసర గ్రామాలకు పొగ అలుముకున్న క్రమంలో ఆయా గ్రామాల ప్రజలకు ధైర్యం చెప్పి, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మంత్రి కందుల దుర్గేశ్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లను ఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని దిశానిర్దేశర చేశానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

### పేలుడు ఘటనపై జగన్ దిగ్భ్రాంతి

**మృతుల కుటుంబాలకు అండగా నిలవాలని ప్రభుత్వానికి సూచన**

కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో చోటుచేసుకున్న భారీ పేలుడు ఘటనపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ స్పందించారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన విచారాన్ని తెలియజేశారు.

ప్రమాదంలో కార్మికులు మృతి చెందడం తనను తీవ్రంగా కలచివేసిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇటువంటి విషాద సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అలాగే, ఈ ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం ప్రకటించాలని జగన్ డిమాండ్ చేశారు. పేలుడు ధాటికి గాయపడిన వారికి వెంటనే మెరుగైన వైద్య సహాయం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు.

# పామాయిల్ రైతులకు శుభవార్త

**టన్నుకు 21546-లకు చేరుకున్న గెలల ధర**

**15024 మంది రైతులకు రూ. 2 కోట్ల మేర అదనపు లబ్ది**

**పామ్ సాగును లాభసాటిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**ఆయిల్ ఫెడ్ ఫాక్టరీలలో ఆధునిక యంత్రాల ఏర్పాటు**

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి**



హైదరాబాద్, **ఫిబ్రవరి 28 (జర్నలిస్ట్ వార్త):**తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని, రాష్ట్రంలో పంట మార్పిడి ఆవశ్యకత మరియు వంట నూనెలను డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఆయిల్ పామ్ సాగును రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయించిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలియజేసారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటికి టన్నుకి ఆయిల్ పామ్ గెలల ధర రూ12534 /- ఉండగా ఈ నెల ఆయిల్ పామ్ గెలల ధర రూ21546/- పెరగడం తో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని మంత్రివర్యులు పేర్కొన్నారు. ఆయిల్ పామ్ రైతులకు అధిక ధరలను అందించి ఆయిల్ పామ్ సాగును లాభ సాటిగా చేయటమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్ వారి ప్రోసెసింగ్ మిల్లులలో నూనె రికవరీ శాతం మరియు ముడి పామాయిల్ అమ్మకం ధరల ఆధారంగా ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల ధర నిర్ణయించడం జరుగుతుంది. అయితే తెలంగాణ ఆయిల్ ఫెడ్ ద్వారా నడపబడుతున్న అప్పరావ్ పేట మరియు అశ్వరావుపేటలోని ఆయిల్ పామ్ కర్మాగారాలలో నూతన టెక్నాలజీతో కొత్త యంత్రాలు ఏర్పాటు చేయడం మరియు ఉన్న యంత్రాలను అధునికరించడం వల్ల ఆయిల్ పామ్ గెలల నుండి వచ్చే నూనె రికవరీ శాతం టన్నుకు 20.01 శాతముకు పెరగడం వల్ల టన్నుకు ఆయిల్ పామ్ గెలల ధర పెరుగుదలతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మంత్రివర్యులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్ణయించబడిన ఆయిల్ పామ్ గెలల ధరను ఆంధ్రప్రదేశ్ లో కూడా ఇవ్వాల్సిరావడంతో అక్కడ పామ్ ఆయిల్ రైతులకు కూడా ప్రయోజనం చేకూరుతున్నదని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 1992-93 నుంచి ఇప్పటి వరకు 2.90 లక్షల ఎకరాలను ఆయిల్ పామ్ సాగులోకి తీసుకురావడం జరిగిందని, ఈ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి 1,07,400 ఎకరాలలో 33500 మంది రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టరని 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగు కోసం 456 కోట్లు కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు. వచ్చే సంవత్సరంలో మరో రెండు లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ప్రస్తుతం 68,600 ఎకరాల నుండి ఆయిల్ పామ్ గెలల ఉత్పత్తి జరుగుతున్నదని అన్నారు. రైతులను ఆయిల్ పామ్ సాగు వైపు ప్రోత్సహించెందుకు ఏకరాకు రూ 50918/- రాయితిని నాలుగు సంవత్సరాల కాలానికి ఇవ్వడం జరుగుతున్నదని, దీర్ఘకాలిక లాభాల నుండి ఆయిల్ పామ్ సాగు కోసం రైతులు పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగు చేయడానికి ముందుకు రావాలని మంత్రి కోరారు.

# 99 రోజుల యాక్షన్ ప్లాన్




హైదరాబాద్, **ఫిబ్రవరి 28 (జర్నలిస్ట్ వార్త):** సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు. మార్చి 4 న జరిగే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపైన మాట్లాడుతానని అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరు తో 99 రోజుల కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక లోగో తయారు చేస్తున్నాం..కేంద్రం ఏర్పాటు చేసిన ఏ ఐ సమావేశం నిర్వహణ పైన కొన్ని విమర్శలు వచ్చాయి..కానీ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందన్నారు. ప్రణాళికా బద్ధంగా జీహెచ్ ఎం సీ ని మూడు కార్పొరేషన్ లు గా విభజించాం..కోర్ అర్బన్ రీజియన్ లో చేపట్టాల్సిన కార్యాచరణ పైన అధికారులు దృష్టి పెట్టాలి..ప్యూర్ అర్బన్ రీజియన్ 10 వేల చదరపు కిలో మీటర్ల పరిధిలో విస్తరించి ఉంది..ఇక్కడ మాన్యుఫాక్చరింగ్ రంగం విస్తరించాలి. పారిశ్రామికీకరణ లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉండాలని అంటూ.. దీనిపైన అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సేవా రంగంలో వస్తున్న పెను మార్పులు గమనంలోకి తీసుకోవాలి..శాఖలపైన ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలి.. శాఖలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలి..ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదు.. ప్రతి శాఖకు సొంత భవనం ఉండాలి..బడ్జెట్ ప్రతిపాదన లో వీటిని చేర్చాలి. కేంద్ర ప్రాయోజిత పథకాల పైన ప్రతి శాఖ దృష్టి పెట్టాలి..అధికారులు అప్రమత్తం గా ఉండాలి సర్వీస్ సెక్టార్ ను పూర్తి గా ప్రక్షాళన చేయాలి..ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలని సూచించారు. ఫైల్ విధానం ఉండాలి..నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే. వివిధ కంపెనీ లతో చేసుకున్న ఒప్పందాలు ,పెట్టుబడులు గ్రౌండ్ కావాలి..

పాత కాలం సర్వర్ లను అప్డేట్ చేసుకోవాలి..

సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి..ఇందులో సాంకేతికత ను వినియోగించుకోవాలి నిజమైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందాలి. 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ పైన దృష్టి పెట్టాలి..ఫ్యూచర్ సిటీ దేశ ఆర్థిక స్థితిని ని మార్చబోతోంది..మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నాం ..ఇక్కడ వచ్చే మార్పులను ప్రజలకు వివరించాలి.డిజిటల్ గవర్నెన్స్ పైన దృష్టి పెట్టాలి..నాణ్యమైన విద్య ను అందించడం పైన దృష్టి సారించాలి..వంద నియోజకవర్గాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించుకోబోతున్నాం .. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తాం..ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సేవలు మెరుగుపడాలి..ప్రాంతాల వారీగా మెడికల్ డేటా తయారు చేయాలి.ప్రతి సెక్రటరీ తమ శాఖ లల్లో బెస్ట్ ప్రోగ్రామ్ ను డిజైన్ చేసుకోవాలి.. మార్చి 6 నుంచి 99 రోజుల ప్రణాళిక జూన్ 12 వరకు జరగబోతుంది.. జూన్ 2 వరకు ప్రతి ఆఫీస్ పరిశుభ్రంగా కావాల్సిందే.. జూన్ 2 తెలంగాణ కు పండుగ..పండుగ ను అంతా ఘనంగా జరుపుకోవాలి. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రతి అధికారి ఈ కార్యక్రమం లో పాల్గొనాలి..మినహాయింపు లు ఉండవు

శాఖ ల మధ్య సమన్వయం ఉండాలి.. ప్రతి ఎన్నికలో ప్రజలు నాకు కావాల్సిన బలాన్ని ఇచ్చారు.. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మనం ప్రజలకు మంచి చేయాల్సి ఉందని సిఎం రేవంత్ సూచించారు.

# సర్వైకల్ క్యాన్సర్‌పై సమరం..

**మొదటిపేజీ తరువాయి**

రాజస్థాన్‌లోని అజ్మీర్ నుంచి లాంఛనంగా ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని సమక్షంలో పలువురు పాఠశాల విద్యార్థినులకు టీకాలు వేశారు. అనంతరం మోదీ వారితో ముచ్చటించారు. ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా లక్షలాది మంది బాలికలకు భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పు నుంచి రక్షణ లభిస్తుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. నివారణ ఆరోగ్య సంరక్షణకు తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ఈ కార్యక్రమం నిదర్శనమని పేర్కొంది.రాజస్థాన్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నారు. కిషన్‌గఢ్ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, గవర్నర్ స్వాగతం పలికారు. ఈ పర్యటనలో జైపూర్-బండికుయ్ ఎక్స్‌ప్రెస్‌వే, అమృత్‌సర్-జామ్‌నగర్ ఎకనామిక్ కారిడార్‌లోని ఓ భాగాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే జోధ్‌పూర్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు నిర్మించనున్న నాలుగు లేన్ల ఎలివేటెడ్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.వీటితో పాటు 'ప్రతి ఇంటికి నీరు' పథకంలో భాగంగా తాగునీటి ప్రాజెక్టులకు, పునరుత్పాదక ఇంధన రంగంలో భాగంగా విద్యుత్ సరఫరా వ్యవస్థ, గ్రిడ్ సబ్-స్టేషన్లకు కూడా ఆయన శంకుస్థాపనలు చేశారు. రాష్ట్రంలో 'రోజ్‌గార్ ఉత్సవ్' కింద కొత్తగా ఎంపికైన 21,800 మందికి పైగా అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. మహిళల ఆరోగ్యం, మౌలిక సదుపాయాల విస్తరణ, ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రధాని రాజస్థాన్ పర్యటన సాగింది.

# యుద్ధం ముంగిట రెండు దేశాలు

**మొదటిపేజీ తరువాయి**

ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ కార్యాలయానికి సమీపంలోనే ఈ పేలుళ్లు సంభవించినట్లు తెలుస్తోంది. నగరవ్యాప్తంగా భారీ శబ్దాలు వినిపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఏం జరుగుతోందో తెలియక జనం తమ వాహనాల్లో ఇళ్లు వదిలి సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.ఈ దాడులతో పశ్చిమాసియాలో యుద్ధం మరింత ముదిరే అవకాశం కనిపిస్తోంది. ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ ఎలాంటి చర్యలు తీసుకుంటుందోనని ప్రపంచ దేశాలు ఉత్కంఠగా గమనిస్తున్నాయి. ఇప్పటికే అమెరికా సహా పలు దేశాలు సంయమనం పాటించాలని కోరుతున్నప్పటికీ, ఇరు దేశాల మధ్య ఘర్షణ సద్దుమణిగేలా కనిపించడం లేదు. టెహ్రాన్‌లో ప్రస్తుతం అప్రకటిత ఎమర్జెన్సీ వాతావరణం నెలకొంది.

# ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువేముందని నిలదీశారు. విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా..? అని ఫైర్ అయ్యారు. కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గమని అన్నారు. పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇదని ధ్వజమెత్తారు.ఉపాధ్యాయులను విద్యా కమిషన్ అవమానించిందని బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులారా...మీకు అండగా బీజేపీ ఉంటుందని భరోసా కల్పించారు. ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయమని ఎద్దేవా చేశారు. మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి అని ఆగ్రహించారు. అర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారని... లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

## సిఎస్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జి.సాయిప్రసాద్

**మొదటిపేజీ తరువాయి**

కార్యక్రమం అనంతరం ఉ.11.33 గం.లకు సిఎస్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈసందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఎస్.ఎస్.రావత్, యం.టి.కృష్ణబాబు, ఎక్స్ అఫిషియో స్పషల్ సిఎస్ బి.రాజశేఖర్ తదితర ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు,ముఖ్య కార్యదర్శులు శ్యామల రావు,ముఖేశ్ కుమార్ మీనా,కాంతిలాల్ దండే తదితర ముఖ్య కార్యదర్శులు, ఎస్.సత్యనారాయణ,ఎంఎం నాయక్,ప్రతిభాదేవి తదితర కార్యదర్శులు, వివిధ శాఖాధిపతులు,రాష్ట్ర సచివాలయం సహా వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సిఎస్ కు పుష్పగుచ్చాలు అందించి శుభా కాంక్షలు తెలిపారు. అలాగే రాష్ట్ర 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ సహా వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు శుభాకాంక్షలు తెలిపారు.ఇంకా వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు సిఎస్ సాయి ప్రసాద్ కు శుభా కాంక్షలు తెలిపారు.1991 ఐఏఎస్ బ్యాచ్ ఎపి క్యాడర్ కు చెందిన సాయి ప్రసాద్ ఎంటెక్ పట్టభద్రులు కాగా 1991 సెప్టెంబరు 15న ఐఏఎస్ కు ఎంపికై 1992 జూన్ నుండి 1993 మే వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వరంగల్ అసిస్టెంట్ కలక్టర్ గా పని చేశారు.అనంతరం 1993 సెప్టెంబరు నుండి 1995 ఏప్రిల్ వరకు పాడేరు అసిస్టెంట్ కలక్టర్ గా,1995 ఆగస్టు నుండి 1997 మార్చి వరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ గా పని చేశారు. అనంతరం 1997 మే నుండి 1998 ఆగస్టు వరకు కడప జాయింట్ కలక్టర్ గా,2000 జూలై నుండి 2003 జూన్ వరకూ కర్నూల్ కలక్టర్ గా, 2003 జూన్ నుండి 2003 అక్టోబరు వరకు చిత్తూరు జిల్లా కలక్టర్ గాప పనిచేశారు.2003 అక్టోబరు నుండి 2004 ఆగస్టు వరకు ఎపి ట్రాన్సుకో జెఎండిగా,2004 ఆగస్టు నుండి 2006 మే వరకు ఇపిడిపిసిఎల్ సిఎండిగా, 2006 మే నుండి 2010 ఫిబ్రవరి వరకు ఎపి సిపిడిసిఎల్ సిఎండిగా పని చేశారు.2010 ఫిబ్రవరి నుండి 2011 అక్టోబరు వరకు ఎపి హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ గా పని చేశారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం.

**-ముఖ్యఅతిథిగా హాజరైన సైంటిస్ట్ ప్రశాంత్ కుమార్. -ఆకట్టుకున్న వందలాది సైన్స్ నమూనాలు.**

**బయ్యారం/ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త):**
శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమానికి జెవిఆర్ హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ మల్యాల హెడ్ సైంటిస్ట్ ప్రశాంత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మదార్ తెలియజేశారు.
తదనంతరం ముఖ్యఅతిథి,సైన్సు ఉపాధ్యాయులు కలిసి నమూనాలను పరిశీలించి అత్యుత్తమ నమూనాలకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సైంటిస్ట్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చేసిన నమూనాలు తనను ఎంతో ఆకర్షించాయని, క్రమశిక్షణతో నేర్చుకున్న విద్య ఎప్పటికీ వృధా కాబోదని,పెద్ద పెద్ద ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని విద్యార్థులకు తెలియజేశారు.విద్యార్థులు భౌతిక



శాస్త్రం రసాయన శాస్త్రం తోపాటు జీవశాస్త్రానికి సంబంధించిన నమూనాలను 500కు పైగా ప్రదర్శించారు.విద్యార్థులను ఉపాధ్యాయ సిబ్బందిని తెలంగాణ శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య,డిజిఎం చేతన్ లు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్



తబస్సుమ్,డీన్ నరేష్,సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం,పిపిటి,ప్రైమరీ ఇన్చార్జులు షహనాజ్, ప్రవల్లిక,సైన్సు ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ,కాశీ విశ్వనాథ్,శ్రీనివాస్,నరేష్,జ్యోతి,శ్రీలత, రవి,వెంకటరమణ,నరేష్,కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై అనుచిత వ్యాఖ్యలు

**-రఘుపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు**



**తల్లాడ/ ఫిబ్రవరి 28 (జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై యూట్యూబ్ ఛానల్ మన తొలివెలుగు జర్నలిస్టు రఘు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు తల్లాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శుక్రవారం తల్లాడ ఎస్సై వెంకటకృష్ణను కలిసి రఘుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, గత 45 ఏళ్లుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు సుపరిపాలన అందించిన మంత్రిగా ప్రత్యేక గుర్తింపు పొందిన తుమ్మల నాగేశ్వరరావుపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధుల ప్రతిష్టను దెబ్బతీసేలా మాట్లాడటం సరికాదని, వెంటనే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే మంత్రిపై తప్పుడు ఆరోపణలు చేసిన రఘుపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దిరిశాల నరసింహారావు, దగ్గుల రఘుపతి రెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వరరావు (కె.వి), దీవెల కృష్ణయ్య, తూము వీరభద్రరావు, గణేశుల రవి, పొట్రూ శరత్ బాబు, మూకర ప్రసాద్, ఆన్యం కోటిరెడ్డి, సరికొండ అప్పలరాజు, పొన్నం కృష్ణయ్య, తల్లాడ మండల ఎస్టీ అధ్యక్షుడు భూక్య అంజి, నారికొండ శ్రీనివాసరావు, చింతల నరేష్, రామారావు, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్య మైన విద్య

**మాజీ ప్రధానీ పీవి నరసింహారావు చదువుకున్న పాఠశాలను అభివృద్ధి చేసుకుందాం.**

**మంత్ర ముగ్ధులను చేసిన జాతీయ సైన్స్ ఫేర్ దినోత్సవ వేడులు,**

**పాఠశాల అభివృద్ధికి ఎంఎల్ఎ కడియం శ్రీహరి సహాయసహకారాలతో కృషి చేస్తా. -సర్పంచ్ బిల్ల యాదగిరి.**

**వేలేరు/ఫిబ్రవరి28 (జర్నలిస్ట్ వార్త):**
విద్యను వ్యాపారంగా మలుచుకొని కోట్లాది రూపాయలు దండుకొనే ప్రైవేట్ విద్యా సంస్థలు ఉన్నప్పటికీ కేవలం నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటుందని, వేలేరు గ్రామ సర్పంచ్ బిల్ల యాదగిరి అన్నారు. శనివారం వేలేరు మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్య బోధనలలో అన్నిరకాలుగా అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలోనే ఉంటారని అన్నాడు శనివారం వేలేరు మండలంలో వివిధ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగగా వేలేరు మండలకేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామసర్పంట్ బిల్ల యాదగిరి హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో అన్నిరకాల అర్హతలు కలిగిన



ఉపాధ్యాయులు ఉంటారని కేవలం ప్రభుత్వ పాఠశాలలో నే నాణ్యమైన విద్య దొరుకుతుందని అన్నారు.నేడు జాతీయ స్థాయి సైన్స్ పేర్ దినోత్సవం సంధర్భంగా విద్యార్థులు తయారు చేసిన మాడ్వల్స్ రక్తనమూనాలు సేకరించి రక్త నమూనాలు తెలియజేయడం పలువురిని సంభ్రమాశ్చర్యాలకు గురిచేసిందని సర్పంచ్ తో పాటు గ్రామస్తులు సైతం కొనియాడారు.వివిధ వైద్య శాఖలలో అనేక రాకాల వైద్యపరిక రాలతో పరిశోధనలు చేసి నిర్ధార చేయడం ఆర్థికంగా ఖర్చుతో కూడుకున్న విషయం ఐనప్పటికీ ఎలాంటి పరికరాలు లేకుండానే వ్యక్తుల రక్తనమూలాను పరిశీలించి వారి రక్త గ్రూపులను తెలియ జేయడం మామూలు విషయంకాదని అన్నారు. అలాగే నేడు సమాజంలో జరుగుతున్న మూఢనమ్మకాలతో ఎంతో మంది తమ విలువైన ప్రాణాలను సైతం కోల్పోతున్న క్రమంలో నిప్పులపై నడక,మసలుతున్న నూనె నుండి తిను బందారాలను తీయించడం వెనుక ఉన్న రహస్యాలను వివరించడం పలుపురిని మంత్రముగ్ధులను చేయడం ఆశ్చర్యం కల్పించింది అన్నారు రాబోయే విద్యా సంవత్సరంలో మీపిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పిస్తే ప్రభుత్వ సంక్షేను వధకాలను అందించడానికి కృషి చేస్తామని అన్నారు మన ప్రభుత్వ పాఠశాలలో ఎంతో మంది మేధావులు అక్షరాస్యులుగా వెలుగొంది అత్యున్నత పదవులను అంకరించిన వారిలో భారతదేశ ప్రధాని నరసింహారావు గారే కాకుండా ఇంకా ఎంతో మంది ఉన్నత అత్యున్నత స్థానాలను అధిరోహించారని కొనియాడుతూ నేడు మన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిందని మన పాఠశాల అభివృద్ధికి మన అందరి తోడ్పాటు అవసరమని అన్నారు. మన పాఠశాల అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎం పి కడియం కావ్య సహాయసహకాలాలలో మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి, ఉపసర్పంచ్ కోడూరి శ్రీకర్, మండల విద్యాశాఖఅధికారి మొగిలిచెర్ల చంద్రమౌళి, ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, లీలాభాయి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బైరి రాణి, విశ్రాంత ఉపాధ్యాయుడు రాజన్న, సబర్మతీ పాఠశాల హెడ్మాస్టర్ గొట్టెముక్కుల సురేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి ముగింపు వేడుకల్లో పాల్గొన్న సింగారం నాయకులు.



**బయ్యారం/ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త);**శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి ముగింపు మహా భోగ్ బండారు కార్యక్రమానికీ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచన మేరకు బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీ నుంచి గ్రామ సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బాధవత్ లాల్య,గుగులోత్ భద్రు,బాధవత్ సెట్రం,గుగులోత్ వెంకటేష్,గుగులోత్ మహేష్, గుగులోత్ రమేష్,గుగులోత్ సురేష్,గుగులోత్ వీరన్న,గుగులోత్ హరీష్,గుగులోత్ బాబు,సపవత్ రమేష్,సపవత్ సంతోష్,సపవత్ నవీన్,సపవత్ నరేందర్,సపవత్ వంశీ,బానోత్ బావసింగ్,బానోత్ శంకర్,గంగవత్ గోపి,బానోత్ భరత్, బానోత్ శేఖర్,బానోత్ వంశీ,గుగులోత్ సిద్దు,గుగులోత్ సాయి,ఇస్లావత్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానం ఆవిష్కరణకు ప్రేరణ

**పినపాక డాన్ బాస్కో పాఠశాలలో జాతీయ శాస్త్రీయ దినోత్సవం**







**తల్లాడ/ ఫిబ్రవరి 28 (జర్నలిస్ట్ వార్త):**
తల్లాడ మండలంలోని పినపాకలో ఉన్న డాన్ బాస్కో పాఠశాలలో జాతీయ శాస్త్రీయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విజ్ఞానం ఆవిష్కరణకు ఎలా ప్రేరణనిస్తుందో విద్యార్థుల ప్రదర్శనల ద్వారా చూపిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు.
కార్యక్రమం పాఠశాల పెద్దల ప్రసంగాలతో ప్రారంభమైంది. "విజ్ఞానం ఆవిష్కరణను ప్రేరేపిస్తుంది" అనే అంశాన్ని భారతదేశ నోబెల్ బహుమతి గ్రహీత సివి రామన్ జీవిత విశేషాలతో అనుసంధానించారు. ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ ఫాదర్ వై. ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ 1930లో రామన్ అందుకున్న నోబెల్ బహుమతి ప్రాముఖ్యతను వివరించారు. ఆధునిక సవాళ్లను ఎదుర్కొనేందుకు శాస్త్రీయ దృక్పథం అవసరమని విద్యార్థులకు సూచించారు.డీన్ ఫాదర్ సుందర్ రామన్ జీవితం, భౌతిక మరియు రసాయన శాస్త్రాలలో విప్లవాత్మక మార్పులకు దారితీసిన "రామన్ ప్రభావం" ఆవిష్కరణ గురించి వివరించారు. సామాన్య శాస్త్ర ఉపాధ్యాయురాలు అమల మార్గదర్శకత్వంలో విద్యార్థులు పలు ఆవిష్కరణాత్మక ప్రయోగాలను ప్రదర్శించారు. వారి కొత్త ఆలోచనలు, నమూనాలు సి.వి. రామన్ స్ఫూర్తిని ప్రతిబింబించాయి.విజ్ఞాన సారం అవసరాలలో కాదు, స్వతంత్ర ఆలోచనలో మరియు కష్టపడడంలో ఉంది" అనే రామన్ సందేశాన్ని గుర్తుచేస్తూ కార్యక్రమాన్ని ముగించారు. ఈ వేడుకలు విజ్ఞానం యువ మేధస్సులను ఆవిష్కరణల వైపు దారి తీస్తుందని ప్రతిబింబించాయి.

# జగ్గుతండ ఎంపియూపిఎస్ లో ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు.

**బయ్యారం/ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త);**
జగ్గు తండ పంచాయతీలో ఎంపియూపిఎస్ పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.సైన్స్ డే కార్యక్రమానికి జగ్గుతండ సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ సర్ సివి రామన్ సైన్స్ రంగంలో చేసిన అద్భుతమైన విజయాలను విద్యార్థిని విద్యార్థులకు గుర్తు చేశారు.దానితోపాటు సైన్స్ డే సందర్భంగా స్కూల్లో నిర్వహించిన అనేక రకాల




కాంపిటీషన్స్ లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జయంతి ని,ఉపసర్పంచ్ వీరస్వామి లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి,స్కూల్ ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శి ఉష పాల్గొన్నారు.

# విద్యార్థుల వినూత్న ఆవిష్కరణలు

## సి.వి. రామన్ స్ఫూర్తి ప్రతిఫలనం

**తల్లాడ/ఫిబ్రవరి 28 (జర్నలిస్ట్ వార్త):**
మండల పరిధిలో సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వినూత్న ఆవిష్కరణలు భారత ప్రముఖ శాస్త్రవేత్త సివి రామన్ స్ఫూర్తిని ప్రతిబింబించాయని యూనివర్సల్ విద్యాలయం కరస్పాండెంట్ టి.కె. ప్రసన్నన్ అన్నారు.శనివారం స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో నిర్వహించిన విజ్ఞాన దినోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు తమ సృజనాత్మకతను చాటుతూ పలు కొత్త ఆలోచనలతో కూడిన నమూనాలను రూపొందించారు. ఈ సందర్భంగా ప్రసన్నన్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి విజ్ఞానశాస్త్రం కీలకమని, విద్యార్థులు ప్రశ్నించే స్వభావం పెంపొందించుకుని పరిశోధనాత్మక దృక్పథంతో



ముందుకు సాగాలని సూచించారు.
పాఠశాల డైరెక్టర్ టి.కె. మేరీ సోఫియా మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ పాఠశాలకు గౌరవాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయులు రాము, రమేష్, కృష్ణవేణి, మనీషా, అరుణ, రోహిణి, సమత, జాన్సీ, హేమలత తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# గంజాయి మత్తు నుంచి యువతను కాపాడాలి

**గంజాయి రహిత వరంగల్ లక్ష్యం-అక్రమాలకు కఠిన చర్యలు**




**హనుమకొండ బ్యూరో ఫిబ్రవరి 28 (జర్నలిస్ట్ వార్త):**
దేశ భవిష్యత్తైన యువత గంజాయి మత్తుకు బానిసలు కాకుండా మూలాలను నిర్మూలించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమై ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులకు సూచించారు. శనివారం కాకతీయ మెడికల్ కళాశాలలో కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, వారెంట్ల అమలు, దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. నేరాల నియంత్రణలో ఎలాంటి అలసత్వం వహించవద్దని స్పష్టం చేశారు. ముఖ్యంగా శివారు ప్రాంతాల్లో పేకాట కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, తరచుగా చోరీలు జరిగే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. అవసరమైన చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటిని సమర్థవంతంగా అనుసంధానం చేయాలని సూచించారు.గంజాయి వినియోగదారులను మాత్రమే పట్టుకోవడం సరిపోదని, సరఫరా చేసే కీలక వ్యక్తులను గుర్తించి అరెస్టు చేయాలని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గంజాయి రహిత వరంగల్‌గా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.అక్రమ ఇసుక రవాణాపై కఠినంగా వ్యవహరించాలని, ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, కవిత, శుభం నాగ్‌తో పాటు అదనపు డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజధానిలో తెలంగాణ గ్రామర్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**కల్లూరు /ఫిబ్రవరి 28 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ గ్రామర్ స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి పరీక్షల్లో ప్రతిభజాతీయ గుర్తింపు పొందిన ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ లెవల్ పరీక్షల్లో తెలంగాణ గ్రామర్ స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో ప్రతిష్ఠాత్మక స్థానాలను సాధించారు. ఈ సందర్భంగా మా పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని ఎం.జయంతి మరియు 6వ తరగతి విద్యార్థి ఎండి. మాసిల్ అలీ ఖాన్ అద్భుత ప్రతిభ ప్రదర్శించి విశిష్ట స్థానాలు పొందారు.




విద్యార్థుల ఈ గొప్ప విజయాన్ని పురస్కరించుకుని ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ వారు మార్చి 11, 2026 న భారతీయ విద్యా భవన్ హైదరాబాద్ నందు నేషనల్ లెవల్ అవార్డు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ జానిమియా, ప్రధానోపాధ్యాయులు ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# అమితి యూనివర్సిటీ టాపర్గా ఆయేషా

## ఆయేషా కు అభినందన వెల్లువ

**తల్లాడ /ఫిబ్రవరి 28 (జర్నలిస్ట్ వార్త):** చత్తీస్గడ్ రాయపూర్ అమితే యూనివర్సిటీ టాపర్గా ఛత్తీస్గడ్ గవర్నర్ రామందేఖ నుండి గోల్డ్ మెడల్ సాధించిన షేక్ ఆయేషా, తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన మహబూబ్ అలీ పి ఎల్ సి గా పనిచేస్తున్నారు, ఆయేషా తల్లి, గృహిణి మస్తాన్ బి, పదవ తరగతి తల్లాడ బాల భారతి విద్యాలయంలో 10/10, ఇంటర్ శ్రీ చైతన్య ఖమ్మంలో 9.8 లతో, తన ప్రతిభను చాటుకున్నారు. ఆయేషా యూనివర్సిటీ టాపర్ గా రావడంతో మల్లారం గ్రామంలో ఆనంద ఉత్సవాలు వెల్లి విరిసాయి.



# పౌర హక్కులకు భంగం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు

**రాయపర్తి/ఫిబ్రవరి 28 (జర్నలిస్ట్ వార్త):** పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం తప్పదని తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్ హెచ్చరించారు. మండలంలోని మహబూబ్నగర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ పెండ్లి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కుటుంబాల హక్కులను ఎట్టి పరిస్థితుల్లోనూ హరించరాదని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిందని, వాటిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సామాజిక సమానత్వం, న్యాయం సాధనలో గ్రామస్థులు చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామస్థుల సమస్యలను కూడా ఆయన వినిపించుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వీరభద్రం, ఆర్.ఐ చంద్రమోహన్, ఏఆర్.ఐ సంధ్యారాణి, ఉపసర్పంచ్ రవి, పంచాయతీ కార్యదర్శి పవన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు




# పెరికేడులో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

## -ఆకట్టుకున్న విద్యార్థుల ఆవిష్కరణలు.

**రాయపర్తి/ఫిబ్రవరి28(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని పెరికేడు జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సైన్స్ డే పురస్కరించుకొని విద్యార్థులు ప్రతిభావంతమైన ఆవిష్కరణలు చేసి ప్రదర్శించారు. వాటి పనితీరును వివరిస్తూ ఉపయోగాలను తోటి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అవయవాల చిత్రాలను రంగవల్లులతో నేలపై గీసి చూపరులను ఆకట్టుకున్నారు. విద్యార్థుల సైన్స్ ప్రదర్శనను గ్రామంలోని యువత ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు నరేందర్, వెంకటేశ్వర్లు విద్యార్థులు పాల్గొన్నారు.



# యువజన నాయకుడు రాజశేఖర్ తాత మృతి

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, పెద్ది సుదర్శన్ రెడ్డి









**వర్ధన్నపేట/ఫిబ్రవరి28(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన యువజన నాయకుడు, సోషల్ మీడియా ఇన్ఛార్జ్ మంచాల రాజశేఖర్ తాత చిన్నాల రంగయ్య ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గ్రామానికి చేరుకుని రంగయ్య భౌతికదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మంచాల రాజశేఖర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫర్టిలైజర్ రాష్ట్ర మాజీ చైర్మన్ నాగూర్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు తుళ్ళ కుమారస్వామి గ్రామ మాజీ సర్పంచ్ అర్జున మంగా తిరుపతి రెడ్డి మాజీ ఎంపీపీ నూనె బిక్షపతి, గ్రామ పార్టీ అధ్యక్షులు సమ్మయ్య, సీనియర్ నాయకులు తుమ్మల యాకయ్య, పిట్టల రాజు, గడ్డం రాజు, గడ్డం అశోక్, రాజశేఖర్, బాలికల రాజాలు, మహేశ్వరం వేణు, అంకేశ్వరపు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## : ఏపీఎం రాపాక కిరణ్ కుమార్ -రెడ్యానాయక్ తండాలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం







**నెక్కొండ/ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త):** ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు, రాజ్యాంగం కల్పించిన ఫలాలను ప్రశ్నించి పొందాలని నెక్కొండ మండల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ (ఏపీఎం) రాపాక కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రెడ్యానాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉప సర్పంచ్ ఆంగోత్ దర్గి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంబేద్కర్ ఆశయాలను, ఆలోచనా విధానాన్ని ప్రతి ఒక్కరూ కొనసాగించాలి. మహిళలు, మహిళా సంఘాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా చైతన్యం పొంది సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలి. అంటరానితనం, కుల వివక్ష లేని సమాజం కోసం నిరంతరం కృషి చేయాలి. పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని, ప్రభుత్వ అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు జవాబుదారీగా ఉంటూ సేవలు అందించాలన్నారు.

సమావేశం అనంతరం అందరితో పౌర హక్కుల ప్రతిజ్ఞ చేయించారు. కుల వివక్ష నిర్మూలన మరియు సమానత్వ చాటి చెప్పేలా అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఏపీఎం కిరణ్ కుమార్ను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు.

పాల్గొన్న ముఖ్యులు:

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్. రాజ్కుమార్, ఐసీడీఎస్ సూపర్వైజర్ నజ్మా బేగం, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రతినిధి మాంకాల యాదగిరి, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ రాజేష్, అంగన్వాడీ టీచర్ అనసూర్య, జీపీఓ గుండేటి కొమ్మాలు, హెచ్ఎం అఫ్రీన్, ఏఈఓ రఘుపతి, వార్డు సభ్యులు ఆంగోతు శ్రీను, చంద్రు, మమత మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో అశ్వారావుపేటను ముందుంచుతా

### ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

### ములకలపల్లి మండలంలో విస్తృత పర్యటన

### - పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**ములకలపల్లి/ఫిబ్రవరి 28 (జర్నలిస్ట్ వార్త):** అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందుంచేందుకు కట్టుబడి ఉన్నానని జారె ఆదినారాయణ తెలిపారు. ములకలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన ఆయన పలు గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామీణ ప్రజలకు ఉపయోగపడే విధంగా విద్య, మహిళా సాధికారత, వ్యవసాయం, మత్స్యరంగాలకు సంబంధించిన పనులకు శంకుస్థాపనలు చేసి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. పాతగంగారం గ్రామంలో డ్వాక్రా మహిళల కమ్యూనిటీ భవనానికి, ప్రాథమిక పాఠశాల కొత్త భవనానికి శంకుస్థాపన చేశారు.

జగన్నాధపురం రైతు వేదికలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. మూకమామిడి గ్రామసభలో పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.





చౌటిగూడెం గ్రామంలో డ్వాక్రా మహిళల కమ్యూనిటీ భవనంతో పాటు గిరిజన సంక్షేమ నివాస పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి పునాది వేశారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపల పెంపకం యూనిట్ను ప్రారంభించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టారు. పొగళ్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసి అక్కడే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. తిమ్మంపేటలో డ్వాక్రా మహిళల కమ్యూనిటీ భవనం, మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద చెక్కుల పంపిణీతో పాటు పౌల్ట్రీ షెడ్ను ప్రారంభించారు. మాదారం పంచాయతీలో గిరిజన సంక్షేమ నివాస పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి, స్వయం సహాయక సంఘాల మహిళల కమ్యూనిటీ భవనానికి పునాది వేశారు. సత్యంపేటలో ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ, రామాంజనేయపురంలో స్వయం సహాయక సంఘాల కమ్యూనిటీ భవనాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు, మండల అధికారులు, బత్తుల అంజి, కారం సుధీర్, గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూల్చిన బోధన్ ఇళ్ల బాధితులకు పరామర్శ

## ప్రభుత్వంపై విమలక్క, కాకి భాస్కర్ ధ్వజం







**ఖమ్మం/ ఫిబ్రవరి 28జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం నగరంలోని వెలుగుమట్ల గుట్టలపై నివసిస్తున్న నిరుపేద కుటుంబాల ఇళ్లను ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా కూల్చివేసిన ఘటనపై అరుణోదయ అధ్యక్షురాలు విమలక్క, సిపిఎం (ఎంఎల్) నాయకుడు కాకి భాస్కర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం బాధితులను పరామర్శించిన వారు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రూపాయి రూపాయి కూడబెట్టి, కష్టార్జితంతో చిన్నచిన్న ఇళ్లు నిర్మించుకున్న పేదలపై ఇలా అకస్మాత్తుగా బుల్డోజర్లు నడపడం అమానుషమని విమలక్క పేర్కొన్నారు. సరైన ఉత్తర్వులు లేకుండా ఇళ్లు కూల్చివేసి కుటుంబాలను రోడ్డున పడేయడం దారుణమని ఆమె అన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాకి భాస్కర్ మాట్లాడుతూ పేదల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. వెంటనే ప్రత్యామ్నాయ గృహాలు కల్పించి, నష్టపరిహారం చెల్లించాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. బాధితులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న నాయకులు, తాత్కాలిక నివాస సదుపాయాలు కల్పించడంతో పాటు శాశ్వత గృహాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ పరామర్శ యాత్రలో ప్రముఖ న్యాయవాది మేకల సుగుణాకర్ రావు, రమేష్, అయోధ్య కృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండలో దళిత స్వాభిమాన గర్జనకు సిద్ధం

## మాదిగ హక్కుల పరిరక్షణ సమితి మహాసభ కరపత్రం ఆవిష్కరణ కాంగ్రెస్ హామీలపై నిలదీత

**హన్మకొండ బ్యూరో/ఫిబ్రవరి 28 (జర్నలిస్ట్ వార్త)ం** మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మార్చి 18న హన్మకొండలో నిర్వహించనున్న దళిత మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళితుల హక్కుల సాధనపై ప్రభుత్వం వైఖరిని తీవ్రంగా ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయో కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 'దళితబంధు' పేరిట పది లక్షల రూపాయలు అందించగా, తాము అధికారంలోకి వస్తే 'అంబేద్కర్ అభయహస్తం' పేరిట పన్నెండు లక్షల రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని గుర్తుచేశారు. ఆ హామీ ఇప్పటివరకు ఎందుకు అమలు కాలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ దళితుల భవిష్యత్తుపై ఇచ్చిన మాటలు కేవలం ఎన్నికల ప్రచారానికే పరిమితమయ్యాయా అని నిలదీశారు. అంబేద్కర్ ఆశయాల అమలులో ప్రభుత్వం వెనుకడుగు వేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మార్చి 18న జరిగే మహాసభ కేవలం ఓ సాధారణ సమావేశం కాదని, దళిత స్వాభిమాన గర్జనగా మారబోతోందన్నారు. హక్కుల సాధనకు కొత్త దిశానిర్దేశం ఇచ్చే వేదికగా ఈ సభ నిలవబోతుందని తెలిపారు. దళితుల గౌరవం, హక్కుల పరిరక్షణ కోసం పోరాటం ఆగదని, ఐక్యంగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు



# జాతీయ విజ్ఞాన దినోత్సవం వేడుకలు ఘనంగా

## ధర్మసాగర్‌లో సృజనాత్మక కార్యక్రమాలతో విద్యార్థుల్లో శాస్త్రీయ స్ఫూర్తి పెంపు





**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో ఫిబ్రవరి 28: (జర్నలిస్ట్ వార్త);**మండల కేంద్రంలోని జడ్పి హెచ్ఎస్ బాలుర పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా విజ్ఞాన స్ఫూర్తి, సృజనాత్మకతను ప్రతిబింబించేలా పలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో జిజ్ఞాసను పెంపొందించి శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, విజ్ఞాన ప్రశ్నోత్తర పోటీలు, విజ్ఞాన నాటికలు నిర్వహించారు. అలాగే "వికసిత భారత్‌కు ప్రేరణగా మహిళలు విజ్ఞానంలో" అనే అంశంపై ఆలోచనాత్మక సదస్సు నిర్వహించారు. దేశ నిర్మాణంలో మహిళా శాస్త్రవేత్తల పాత్ర విశిష్టమని, బాలికలు విజ్ఞాన రంగంలో ఉన్నత విద్యను అభ్యసించి ముందంజలో నిలవాలని ప్రసంగకులు సూచించారు.జీవశాస్త్ర అధ్యాపకురాలు కావితా దేవి, భౌతిక శాస్త్ర అధ్యాపకుడు సురేష్ సమన్వయంతో కార్యక్రమాలు సజావుగా సాగాయి. అన్ని తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.సభలో ప్రధానోపాధ్యాయులు కె.బి. ధర్మ ప్రకాశ్ మాట్లాడుతూ విజ్ఞానం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాదని, వ్యవసాయం నుంచి పర్యావరణ పరిరక్షణ వరకు ప్రతి రంగంలో విజ్ఞానం అంతర్లీనంగా ఉందని తెలిపారు. శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకున్నప్పుడే దేశం పురోగమిస్తుందని, బాధ్యతగల పౌరులుగా ఎదగగలమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాల్సిన మౌలిక కర్తవ్యాన్ని నిర్దేశించిందని, మూఢనమ్మకాలను ప్రశ్నిస్తూ తర్కబద్ధమైన ఆలోచనను అలవరచుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఉపాధ్యాయులు రాజమ్మ, కిరణ్మయి వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసాపత్రాలు, పుస్తకాలు అందజేసి మరింత విజ్ఞాన సాధనకు ప్రోత్సహించారు.చివరగా సమాజ హితం, పర్యావరణ పరిరక్షణ, సముదాయ అభివృద్ధి కోసం విజ్ఞానాన్ని వినియోగించాలనే ప్రతిజ్ఞతో కార్యక్రమం ముగిసింది. ఈ వేడుకలు విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించడమే కాకుండా, పరిశోధనాత్మక దృక్పథం, సృజనాత్మకతకు బలమైన పునాది వేశాయి.

# తప్పుడు ధృవపత్రాలతో అసైన్డ్ భూమి రీ అసైన్మెంట్?

## తహసిల్దార్ కార్యాలయం ఎదుట భూ బాధితురాలి ఆవేదన



**భీమదేవరపల్లి/ఫిబ్రవరి28 (జర్నలిస్ట్ వార్త):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో అసైన్డ్ భూమి వివాదం చర్చనీయాంశమైంది. తప్పుడు ధృవపత్రాలతో తమ భూమిని ఇతరుల పేరుకు మార్చారని ఆరోపిస్తూ ఓ బాధితురాలు శనివారం భీమదేవరపల్లి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. భూ బాధితురాలు కుక్కమూడి రాజేశ్వరి కూతురు స్నేహలత తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామ శివారులో సర్వే నంబర్ 340/10లో రాజేశ్వరి భర్త బాలయ్య పేరుపై మూడు ఎకరాల అసైన్డ్ భూమి ఉంది. బాలయ్య 2015లో మరణించడంతో ఆ భూమి భార్య రాజేశ్వరికి వారసత్వంగా సంక్రమించింది. అనంతరం తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన డిజిటల్ పాస్‌పుస్తకం కూడా రెవెన్యూ శాఖ నుంచి పొందినట్లు ఆమె తెలిపారు. అయితే 2019లో అదే భూమిని గ్రామానికి చెందిన మరొకరికి తప్పుడు ధృవపత్రాల ఆధారంగా అధికారులు రీ అసైన్ చేశారని బాధితురాలు ఆరోపించారు. తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, విచారణ లేకుండా భూమిని ఇతరుల పేరుకు ఎలా మార్చారని ప్రశ్నించారు. తప్పుడు సాదా బైనామా ఆధారంగా పంచనామా చేసి రీ అసైన్మెంట్ చేసినట్లు ఆర్టీఐ ద్వారా తెలుసుకున్నామని స్నేహలత పేర్కొన్నారు. డిజిటల్ పాస్‌బుక్ జారీ అయిన తర్వాత కూడా భూమిని ఇతరులకు పట్టా చేయడం ఎలా సాధ్యమైందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా అధికారుల నిర్లక్ష్యమేనని మండిపడ్డారు. 2020 సంవత్సరం నుంచి కలెక్టరేట్, మండల రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ తమకు న్యాయం జరగలేదని బాధితురాలు వాపోయారు. తమ భూమిని తిరిగి తమ పేరుకు కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ విషయంపై సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# గట్లనర్సింగాపూర్ పాఠశాలలో విజ్ఞానోత్సవం

## విద్యార్థుల సృజనాత్మకతకు ప్రోత్సాహం అందించిన ఐఏయూవైఎస్ఏ







**భీమదేవరపల్లి/ఫిబ్రవరి28 (జర్నలిస్ట్ వార్త):** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గట్లనర్సింగాపూర్ లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్ క్వెస్ట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐఏయూవైఎస్ఏ ఫౌండర్ చైర్మన్ ఎస్పీ మాస్ట్రో ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఐఏయూవైఎస్ఏ ప్రెసిడెంట్ తిరుమల రిషి మాట్లాడుతూ సైన్స్ క్వెస్ట్ ద్వారా విద్యార్థినీ విద్యార్థుల్లో టీం స్పిరిట్, కోఆర్డినేషన్, జ్ఞాపకశక్తి మరియు సృజనాత్మకత వంటి నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు విజ్ఞానంపై ఆసక్తి పెంచుకొని సృజనాత్మక దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. రమేష్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, భాగ్యలక్ష్మి, అశోక్ కుమార్ తదితర ఉపాధ్యాయ బృందం, కోర్ కమిటీ మెంబర్ వంశీ, పేరెంట్స్ కమిటీ అడ్వైజర్ మొగిలి, ఐఏయూవైఎస్ఏ సభ్యులు జయతేజ, అంజిరెడ్డి, నిహారిక, లిఖిత, విద్యాప్రియ, నవ్య, పూర్ణ, శ్రావణి, సింధు, సౌజన్య తదితరులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న ప్రతి విద్యార్థికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. విజేతలకు మెడల్స్ మరియు మెమెంటోలు ప్రదానం చేసి సత్కరించారు.

# ఫీజుల కోసం హాల్‌టికెట్లు ఆపడం దారుణం

## తక్షణమే అడ్డంకులు తొలగించాలి -ఆర్‌టీఐ సాధన కమిటీ డిమాండ్





**కొంగర కలాన్,/ ఫిబ్రవరి 28 (జర్నలిస్ట్ వార్త):**
పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతూ ఫీజు బకాయిల పేరుతో హాల్‌టికెట్లు నిలిపివేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల వ్యవహారాన్ని వెంటనే నిలువరించాలని ఆర్‌టీఐ సాధన కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం రంగారెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారిని కలిసి వినతిపత్రం సమర్పించింది.మార్చి 14 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షల నేపథ్యంలో ఫీజులు పూర్తిగా చెల్లిస్తేనే హాల్‌టికెట్లు జారీ చేస్తామని కొన్ని యాజమాన్యాలు స్పష్టం చేస్తున్నాయని వారు ఆరోపించారు. హాల్‌టికెట్లు పాఠశాల లాగిన్లలో మాత్రమే అందుబాటులో ఉండటంతో, వాటిని ఫీజులకు ముడిపెట్టి విద్యార్థులు, తల్లిదండ్రులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని పేర్కొన్నారు. బోర్డు వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ సౌకర్యం ఉందని అధికారులు చెబుతున్నప్పటికీ అనేక ప్రాంతాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు.
హాజరు శాతం తక్కువగా ఉందని కారణాలు చూపిస్తూ అదనపు ఫీజులు వసూలు చేయడం, 'నో డ్యూస్' ధృవపత్రం సమర్పిస్తేనే హాల్‌టికెట్లు ఇస్తామని సందేశాలు పంపడం వంటి ఘటనలు జరుగుతున్నాయని విమర్శించారు. ఫీజుల పేరుతో హాల్‌టికెట్లు నిలిపివేయడం చట్టవిరుద్ధమని న్యాయస్థానాలు పలుమార్లు స్పష్టం చేసినా కొన్ని పాఠశాలలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల సమయం దగ్గరపడటంతో తల్లిదండ్రులు అప్పులు చేసి అయినా ఫీజులు చెల్లించే పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు.
ఇక సమాచార హక్కు చట్టం2005ను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని కూడా కమిటీ కోరింది. ప్రతి పౌరుడికి నిర్ణీత గడువులో సమాచారం అందేలా అన్ని శాఖలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేసింది. ఈ చట్టం పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా హాల్‌టికెట్ల జారీపై తక్షణ చర్యలు తీసుకోవాలని, సమాచార హక్కు చట్టం అమలులో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు చేపట్టాలని ఆర్‌టీఐ సాధన కమిటీ డిమాండ్ చేసింది కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్, రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి, రాష్ట్ర సమన్వయకర్త కొంగంటి రాజ్‌కుమార్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు రాఘవేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రకాష్ పటేల్, రాష్ట్ర కార్యదర్శి అజయ్ కుమార్, సహాయ కార్యదర్శి శివకుమార్, జిల్లా కన్వీనర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల భారతి విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా





**తల్లాడ/ ఫిబ్రవరి 28 (జర్నలిస్ట్ వార్త):**మండలంలోని స్థానిక బాల భారతి విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి దామోదర ప్రసాద్ హాజరై ప్రారంభించారు.విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు నమూనాలు, శాస్త్రీయ ఆవిష్కరణలను పరిశీలించిన ఆయన వారి ప్రతిభను అభినందించారు. సుమారు 64 రకాల ప్రోటీన్ పదార్థాలతో తయారుచేసిన ఆహార ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువులోనే కాక ఇతర రంగాల్లోనూ ముందుండి పాఠశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపాల్ తాళ్లూరు రామారావు, డైరెక్టర్ కోటగిరి శ్రావణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రయోగాలతోనే శాస్త్రీయ దృక్పథం వికాసం ఎల్కతుర్తిలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా



**ఎల్కతుర్తి,/ ఫిబ్రవరి 28( జర్నలిస్ట్ వార్త):** విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే సైన్స్ ప్రయోగాల ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలని ఎల్కతుర్తి మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ సూచించారు. శనివారం మండల విద్యా వనరుల కేంద్రంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం బెలూన్ కారు కదలికల పోటీలు నిర్వహించగా, సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొని తమ సృజనాత్మకతను చాటుకున్నారు.పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి జె. అఖిల్ ప్రథమ బహుమతి సాధించగా, గోపాల్‌పూర్‌కు చెందిన యం. శ్రీరాం ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. దామెర పాఠశాల విద్యార్థి కె. వర్షిత్, మోడల్ పాఠశాల విద్యార్థి ఎస్. శశాంక్, సీ.హెచ్. హర్షిని తృతీయ బహుమతులు పొందారు. ప్రత్యేక బహుమతులను దండేపల్లికి చెందిన కె. సాయి సృజన్, తిమ్మాపూర్‌కు చెందిన డి. సిరివెన్నెల అందుకున్నారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ సైన్స్ పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రయోగాల ద్వారా అవగాహన పెంపొందితేనే విద్యార్థుల్లో తర్కబద్ధ ఆలోచన వికసిస్తుందని తెలిపారు. విజ్ఞానం జీవిత విధానంలో భాగమైందని, ప్రతి విద్యార్థి అన్వేషణాత్మక దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.గెలుపొందిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించి, మరింత ప్రోత్సాహం అందించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సమన్వయకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ తగాదా రగడ... కర్రలతో దాడి

## పలువురికి గాయాలు కేసు నమోదు



**ఎల్కతుర్తి /ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని జగన్నాథపురం గ్రామంలో భూ వివాదం ఉద్రిక్తతకు దారి తీసింది. 35 గుంటల వ్యవసాయ భూమి విషయంలో అన్నదమ్ముల మధ్య తలెత్తిన తగాదా కర్రల దాడిగా మారి పలువురికి గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన వడ్డెర కులస్తుల మధ్య సర్వే నంబరు 532లోని 35 గుంటల భూమిపై వివాదం కొనసాగుతోంది. ఈ మేరకు కస్తూరి ప్రమీల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తూ, తన బావ కొమురయ్య కుటుంబ సభ్యులు మరికొందరితో కలిసి రాత్రి 10 గంటల సమయంలో తమపై దాడికి దిగారని ఆరోపించారు. కళ్లలో కారం పొడి చల్లి, కర్రలతో దాడి చేయడంతో ఇరు వర్గాలకు చెందిన పలువురు గాయపడ్డారు.ఇప్పటికే ఈ వివాదంపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, పెద్దల సమక్షంలో మాట్లాడుకోవాలని సూచించారని బాధితులు తెలిపారు. అయితే కొమురయ్య పంచాయతీకి హాజరు కావడం లేదని, సమస్యను పరిష్కరించేందుకు ముందుకు రావడం లేదని ఆరోపించారు. న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బాధితులు పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. శనివారం మధ్యాహ్నం గాయపడిన వారు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.
సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. కళ్లలో కారం పొడి చల్లి దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గాయపడిన వారిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్రామంలో ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు పరిస్థితిని అదుపులో ఉంచారు.

# ఎన్ఎంఎంఎస్‌లో జడ్పీ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



**భీమదేవరపల్లి/ఫిబ్రవరి27 (జర్నలిస్ట్ వార్త):** ఇటీవల నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్షలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గట్లనర్సింగాపూర్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చారు. ఈ పరీక్షలో యు. రిషిత, కె. నాగేశ్వరి, ఎం. ప్రణవి, పి. యోగేష్, జి. విన్సీ, వి. అనుదీప్‌లు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు డోరి, రమేష్ తెలిపారు. విద్యార్థుల ఈ విజయానికి పాఠశాల ఉపాధ్యాయుల కృషి ముఖ్య కారణమని పేర్కొన్నారు. ముఖ్యంగా శ్రీనివాస్ రెడ్డి, అశోక్ కుమార్, స్రవంతి, షహనా, లక్ష్మణ్, నవీన్ కుమార్, కావేరి, గణిత ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, సీనియర్ ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, కామరాపు శ్రీనివాస్, విజయ్ కుమార్, ఉమా, స్వర్ణలత, కవితల సహకారం అభినందనీయం అన్నారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ విజయాన్ని సాధించామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులను పలువురు అభినందించారు.